Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 145 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 14 - 12 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## నొయిడా ఎక్స్‌ప్రెస్‌వేపై బీభత్సం


●పొగమంచు కారణంగా ఢీకొన్న పదుల సంఖ్యలో వాహనాలు●ఒకదానికొకటి ఢీకొన్న 12కు పైగా కార్లు, ట్రక్కులు●ప్రమాదంలో పలువురికి గాయాలు, భారీగా నిలిచిన ట్రాఫిక్



**ఢిల్లీ :** ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. నొయిడా ఎక్స్‌ప్రెస్‌వేపై పొగమంచు కారణంగా దారి కనిపించక, 12కు పైగా వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కార్లు, ట్రక్కులు ధ్వంసం కాగా, పలువురు గాయపడ్డారు. ప్రమాదం కారణంగా ఎక్స్‌ప్రెస్‌వేపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ ఘటన హర్యానా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల గుండా వెళ్లే 135 కిలోమీటర్ల పొడవైన ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే (కుండ్లి-ఘజియాబాద్-పాల్వాల్ ఎక్స్‌ప్రెస్‌వే)పై చోటుచేసుకుంది. ప్రమాద స్థలంలో కనిపించిన దృశ్యాలు తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఒక కారు ముందు భాగం నుజ్జునుజ్జై డివైడర్‌పైకి ఎక్కగా, మరో కారు ట్రక్కు కింద ఇరుక్కుపోయి కనిపించింది. ఈ ప్రమాదంపై గౌతమ్ బుద్ధ నగర్ (నొయిడా) పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఎక్స్ (ట్విట్టర్) ద్వారా స్పందించింది. పోలీసులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని తెలిపింది. "ఘటనా స్థలంలో పోలీసులు ఉన్నారు. అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం" అని పేర్కొంది. ప్రస్తుతం ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోంది. శనివా రం ఉదయం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రజలు దట్టమైన పొగమంచుతో నిద్రలేచారు. దీని కారణంగా రోడ్లపై విజిబిలిటీ గణనీయంగా తగ్గిపోయి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

## చంద్రబాబు తదితరులకు భారీ ఊరట

● ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఎసిబి కోర్టు




**అమరావతి, (రాజధాని వార్తలు):** వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్ వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత లేదంటూ న్యాయా ధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోనే బైర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబనెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడి అభియోగాలను నిరూపించలేక పోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ది పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

## హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

- ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే - ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** ముంబయిలో గతేడాది చోటు చేసుకున్న హిట్-అండ్-రన్ కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్‌షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడి కక్కడే మరణించగా..



ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

## రెడ్ బుక్ పేరెత్తితేనే వణికిపోతున్నారు


- కొడాలి నానికి మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్

**అమరావతి, (రాజధాని వార్తలు):** మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజలాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలాటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయారంటూ ఎద్దేవా చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు.మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారేమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకు పోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నాయని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీ పడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధిని చూసి వైకాపా నాయకులు ఓర్వలేక పోతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. జగన్ సంతోషం కోసం మాజీ మంత్రి కొడాలి నాని గతంలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, ఇప్పుడేమో రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజలాడిపోతున్నారని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో వైకాపా నేతల సంతకాల సేకరణ ఓ నాటకమని, 151 నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారారో సంతకాలు సేకరిస్తే మంచిదని చురకలంటించారు. వైకాపా హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా మార్చేశారని విమర్శించారు.



## ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

## - దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక



**న్యూఢిల్లీ :** మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

## రోజా తీరుపై టిడిపి నగరి నేతల ఆగ్రహం

- స్టేషన్‌లో ఏదో మాట్లాడుతున్నారని విమర్శ



**తిరుపతి, (రాజధాని వార్తలు):** మాజీ మంత్రి రోజాపై టీడీపీ నగరి నేతలు నిప్పులు చెరిగారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమన్నారు. ఇక జీవితంలో రోజా నగరిలో గెలవలేదని స్పష్టం చేశారు. తాము పార్టీ మారడానికి రోజానే కారణమని ఆగ్రహంచెందారు. రోజా ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతోందంటూ టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు.. మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమా లపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, విజయపురం ఎంపీపీ లక్ష్మీ పతిరాజు, నింద్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోజాపై విమర్శలు గుప్పించారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమని మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయన్నారు. ఓ అబ్బకు పుట్టావా అంటూ రోజా మాట్లాడటం బాధాకరమన్నారు. రోజా నువ్వు ఎవరికి పుట్టావో తెలుసుకో.. నువ్వు టెస్ట్ చేసుకో.. నువ్వు ఒక ఆడదానివేనా. నగరి నియోజకవర్గ చరిత్రలో అత్యంత దారుణంగా ఓడిపోయింది నువ్వే' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక జీవితంలో రోజా నగరి నియోజకవర్గంలో గెలవదని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా ఏంటో చూపిస్తామని చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు. రోజా ఎవరేంటో చూడకుండా మాట్లాడుతున్నారని వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పార్టీ మారిన వాళ్లం కాదని.. రోజానే 2004 నగరిలో, 2009లో చంద్రగిరిలో టీడీపీ నుంచి ఓటమి పాలై పార్టీ మారి తమ దయవల్ల నగరి ఎమ్మెల్యేగా గెలిచినట్లు తెలిపారు. పుట్టుక గురించి రోజా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014 ముందు రోజా ఆర్థిక పరిస్థితి ఏమిటి..? ఇప్పుడు ఏంటని ప్రశ్నించారు.

## రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు అందించే పింఛన్లపై...

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు ప్రతి నెలా అందించే పింఛన్ పథకాన్ని 2015- 25 మధ్య 4,929 మందికి వివిధ కారణాలతో రద్దు చేయడం, హోల్డ్‌లో పెట్టడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ పథకాన్ని అమలు చేసేందుకు నిర్దేశించిన మార్గదర్శకాల ద ృష్ట్యా వీరిలో 4,370 మందికి పింఛన్ లబ్ధిని రద్దు చేయగా, 559 మందికి హోల్డ్‌లో ఉంచడం జరిగినది. రాజధానిలో పలు సమస్యల పరిష్కారానికై ఏర్పాటైన త్రిసభ్య కమిటీ అనగా..కేంద్ర మంత్రి వర్యులు పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ, తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్‌తో ఏర్పాటైన కమిటీ ఈ యొక్క రద్దైన పింఛన్లపై చర్చించి అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా అందించే రూ.5,000 పింఛన్ పథకాన్ని పునరుద్ధరించుకునే అవకాశం కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. 2015 నుండి 2025 మధ్యకాలంలో సుమారు 4,929 మంది అమరావతి ల్యాండర్స్ కుటుంబసభ్యుల పింఛన్లు వివిధ కారణాలవల్ల రద్దు చేయబడినవి. ఈ రద్దు కాబడిన పింఛన్ లబ్ధిదారులలో కొంతమంది తమ పింఛన్ల పునరుద్ధరణ నిమిత్తం సిఆర్డిఏ కార్యాలయాన్ని సంప్రదించుచున్నారు. వారి నుండి అందిన అర్జీలను పరిశీలించిన పిదప సదరు పింఛన్ల రద్దు నిబంధనల ప్రకారమే జరిగినదని నిర్ధారించబడినది. పింఛన్‌దారుల సందేహాలను నివ ృత్తి చేయుటకు, రద్దు కాబడిన అన్ని పింఛన్ వివరాలను, అలాగే పింఛన్ రద్దు చేయుటకు గల కారణాలతో సహా బహిరంగపరచాలని నిర్ణయించబడినది. అందువల్ల రద్దు కాబడిన 4,929 మంది వివరాలు, వాటి రద్దుకు గల కారణాలను ఏపీ సిఆర్డిఏ అధికారిక వెబ్‌సైట్ (https://crda.ap.gov.in/APCRDAV2/views/Home.aspx)లో పొందుపరచడం జరిగినది. కావున సదరు పింఛన్‌దారులు వెబ్‌సైట్‌లో పొందుపరచిన జాబితాను పరిశీలించి, అందులో పేర్కొన్న రద్దు కారణాల పట్ల ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో.. తగిన ఆధారాలతో తమ సమీప యూనిట్ కార్యాలయాలలో పనివేళలలో, లేదా గ్రామంలో గ్రామసభ నిర్వహించిన సందర్భాలలో అర్జీలు సమర్పించవలసిందిగా తెలియజేయడమైనది.

# మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గూడూరులో ఉచిత మెగా శిబిరం, క్యాన్సర్ అవగాహన సదస్సు విజయవంతం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజారోగ్యం పట్ల తమ నిబద్ధతను చాటుతూ, మెడికవర్ హాస్పిటల్స్, ఆధ్వర్యంలో గూడూరులోని డిఆర్‌డబ్ల్యూ కాలేజీలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం మరియు క్యాన్సర్ అవగాహన సదస్సు విశేష స్పందనతో విజయవంతమైంది. ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరంలో గూడూరు మరియు పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని, ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరానికి మెడికవర్ హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ హరిప్రియ గూడే: ఎండి (Radiation Oncology), కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, డాక్టర్ డి.బాల ఖాసీం: ఎంబిబిఎస్, ఎండి, డిఎం సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ హాజరయ్యారు. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్య పరీక్షలు (BP, బరువు, ఎత్తు GRBS, ECG, స్పైరోమీటర్) మరియు నిపుణులైన వైద్యుల ఉచిత కన్సల్టేషన్లు అందించబడ్డాయి. డాక్టర్ డి.బాల ఖాసీం (సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్) మాట్లాడుతూ: "మెదడు మరియు నరాల ఆరోగ్యం చాలా కీలకం. తరచుగా తలనొప్పి, చేతులు, కాళ్ల మొద్దుబారడం లేదా పక్షవాతం (స్ట్రోక్) వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. సరైన సమయంలో న్యూరాలజిస్ట్ సలహా తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చు. ఈరోజు శిబిరంలో ప్రజలకు ఈ అవగాహన కల్పించడం సంతృప్తినిచ్చింది." క్యాన్సర్ అవగాహన సదస్సులో డా.హరిప్రియ గూడే మాట్లాడుతూ, జీవనశైలి మార్పులు, పొగాకు వినియోగం మానుకోవడం, సకాలంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా




క్యాన్సర్‌ను నివారించవచ్చని, లేదా తొలిదశలోనే గుర్తించి విజయవంతంగా చికిత్స చేయవచ్చని వివరించారు. ప్రజల నుండి వచ్చిన అద్భుతమైన స్పందన పట్ల మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని హామీ ఇచ్చింది.

# నెల్లూరుకు వచ్చిన వైసిపి రాష్ట యువజన విభాగం అధ్యక్షుడు జక్కం పూడి రాజా - కాకాణితో భేటీ అయిన జక్కంపూడి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మాజీ శాసనసభ్యులు మరియు వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ఈరోజు నెల్లూరు విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో యువజన విభాగం సంబంధించిన కార్యక్రమాలు, యువజన విభాగ కమిటీలు నియామకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా హాజరైన యువజన విభాగ నాయకులకు, కార్యకర్తలకు మాజీ మంత్రివర్యులు మరియు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అభినందనలు తెలుపుతూ జిల్లాలో యువజన విభాగాన్ని బలోపేతం చేయాలని



పార్టీకి యువజన విభాగం పునాదిగా ఉండాలని అన్నారు.

# ఫిబ్రవరి 8న యాదవ మహాసభను జయప్రదం చేయండి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని రాదే గెస్ట్ ఇన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాము యాదవ్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 8వ తారీఖున హైదరాబాదులోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగే దక్షిణ భారతదేశ యాదవ సమ్మేళనంను జయప్రదం చేయాలని కోరుతూ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ ఈరోజు నెల్లూరు జిల్లాకి రావడం జరిగింది. సింహపురి పట్టణ యాదవులు రాములు యాదవ్‌ని ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బొమ్మి నాగ కిషోర్ యాదవ్ పద్మజా యాదవ్ వెంకట జ్యోతి యాదవ్ చెవికుల జనార్దన్ యాదవ్ నక్క దినేష్ యాదవ్ కే రమేష్ యాదవ్ సాయి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగల నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయండి

**- క్రిస్మస్, ముక్కోటి ఏకాదశి, డిసెంబర్ 31, కొత్త సంవత్సర వేడుకలు, సంక్రాంతి, అంతర్వేది కళ్యాణం వరుస పండుగలకు పోలీస్ కట్టుదిట్టమైన భద్రత చేపట్టాలి**



**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఈనెల 25వ తేదీ క్రిస్టమస్, 30వ తేదీ ముక్కోటి ఏకాదశి, డిసెంబర్ 31 రాత్రి, జనవరి 1వ తేదీ వరకు పండుగ పర్వదినాలు, నూతన సంవత్సరం వేడుకలను పోలీస్ రక్షణ వ్యవస్థ ద్వారా అధికారులు సమన్వయంతో ఇటువంటి అల్లర్లు జరగకుండా శాంతియుతంగా జరిగేలా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లాస్థాయి అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో ఆమెతో ఆమె సమావేశం నిర్వహించారు. ఉత్సవాలు నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు యంత్రాంగం పాత్ర కీలకమని సూచించారు. క్రిస్మస్, ముక్కోటి ఏకాదశి, డిసెంబర్ 31, జనవరి 1 నూతన సంవత్సర ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రజలు నిర్వహించుకునేలా అధికారులు పూర్తి సమన్వయం పాటించి విజయవంతం చేయాలన్నారు. జనవరి నెలలో సంక్రాంతి పండుగ మూడు రోజులు పర్వ దినాలు డిసెంబర్ 31, ముక్కోటి ఏకాదశి, జనవరి 31వ తేదీ శని త్రయోదశి మందపల్లి శనీశ్వరా లయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నిర్వహించాల న్నారు. అలాగే జనవరి 29వ తేదీ భీష్మ ఏకాదశి పర్వదినం శాంతియుతంగా నిర్వహించాలన్నారు. జనవరి 25 నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు దక్షిణ కాశీగా పేరుగాంచిన అంతర్వేది శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి తిరుకల్యాణోత్సవాలను అత్యంత వైభవపేతంగా అంగరంగ వైభవంగా నిర్వహణకు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పి శ్రీకర్ డి అఖిల జిల్లా స్థాయి అధికారులు, డిఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

# -శిక్షణ సభలో ముసిరెడ్డికి సీఎం అభినందన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రానున్న పంచాయితీ ఎన్నికలకు కేడర్‌ను సంసిద్ధం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు క్రియాశీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతం దిశగా మండల పార్టీ అధ్యక్షులు నాయకత్వ పటిమతో, అంకితభావంతో పనిచేస్తూ అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామర్లకోట మండల టిడిపి అధ్యక్షుడు ముసిరెడ్డి శ్రీరాములును సిఎం చంద్రబాబు నాయుడు అభినం దించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీ శక్తిని పెంచాలని ఆయన సూచించారు. క్యాడర్ నిర్వహణ, లబ్ధిదారులకు పథకాల అమలు పర్యవేక్షణ, సోషల్ మీడియా బాధ్యతాయుత వినియోగం వంటి విషయాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం అందించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో మండల పార్టీ అధ్యక్షుల పాత్ర అత్యంత కీలకమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సదస్సు అనంతరం చంద్రబాబు మండల పార్టీ అధ్యక్షులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

# మాజీ మంత్రుల కలయిక



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి మాజీ మంత్రి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఇద్దరూ జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఇద్దరూ నెల్లూరు నగరంలో జరుగుతున్న కార్పొరేషన్ వ్యవహారాలకు సంబంధించి మరికొన్ని అంశాలపై చర్చించినట్లు తెలుస్తుంది.

# పెంకె శివప్రసాద్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బీసీ నాయకులు తాతారావు వెంకటేష్

**కాకినాడ, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా బీసీ చైతన్య వేదిక యువ జన విభాగం యువత అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అప్పటి నుంచి పెద్దలను యువకులను మహిళలను అందర్నీ కలుస్తూ బీసీలు ఎదుర్కొన్నటువంటి సమస్యలను వివరిస్తూ ఆసక్తి ఉన్న వారిని వివిధ కమిటీలలో వేస్తూ వివిధ సేవా కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్నటువంటి మన పెంకే శివప్రసాద్‌కి 13.12. 2025 పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలిపిన జనవిజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా అధ్యక్షులు ఆలయన్స్ డాక్టర్ కొమ్మన తాతారావు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షులు విన్నకోట వెంకటేష్ మరియు బిసి నాయకులు అధిక సంఖ్యలో పెంకే శివప్రసాద్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.



# గాలక్సీ టెక్ సొల్యూషన్ సాఫ్ట్‌వేర్ కంపెనీ బ్రాంచ్, బుల్క్ ఆప్‌ను ఘనంగా ప్రారంభించిన డాక్టర్ హాజీ లయన్ షేక్ ఇంతియాజ్

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** హైదరాబాద్‌లో గాలక్సీ టెక్ సొల్యూషన్ మాదాపూర్‌లో ఉన్న ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ బ్రాంచ్ మరియు బుల్క్ ఆప్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించిన నూతన కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించిన ప్రారం భించిన డాక్టర్ హాజీ లయన్ షేక్ ఇంతియాజ్, పీ హెచ్ డి. (హెచ్ సి) – ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ మరియు మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్.



# చిక్కుకున్న 9 మంది మత్స్యకారులను తక్షణమే విడిపించండి

**- చంద్రబాబు చేతకాని పాలనకు ఇదే నిదర్శనం - రెండు నెలలు గడుస్తున్నా పట్టించుకోని కూటమి ప్రభుత్వం - వాడబలిజ ఓట్లతో గెలిచిన పవన్ కళ్యాణ్ జాడ ఎక్కడ?**

**- తోటి మత్స్యకారుడిగా తొమ్మిది కుటుంబాలకి రూ. 45000లు సహాయం అందిస్తాను - మాజీ ఎమ్మెల్యే దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్**




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** అక్టోబర్ 9వ తేదీన బంగ్లాదేశ్‌లో చిక్కుకుపోయిన 9 మంది మత్స్యకారులను తక్షణమే విడిపించుకునేలా చర్యలు చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో శనివారం రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, ఇతర వైసీపీ శ్రేణులతో కలిసి శుక్రవారం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులు ఓట్లతో గెలిచి వారి బాగోగులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. భోగాపురం నెల్లిమర్లకు చెందిన 9 మంది మత్స్యకారుల మిత్ర దేశమైన బంగ్లాదేశ్‌లో చిక్కుకుపోతే రెండు నెలలైనా వెనక్కి తీసుకు వచ్చే ప్రయత్నం చేయకపోగా ఉపాధి కోల్పోయిన ఆయా మత్స్యకార కుటుంబాలకి కనీస సాయం అందించలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆయా 9 మంది మత్స్యకార కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.5000లు చొప్పున రూ. 45,000లు తోటి మత్స్యకారుడుగా సహాయం అందిస్తానని ఈ సందర్భంగా వాసుపల్లి ప్రకటించారు. జనసేన ఎమ్మెల్యే ఉన్న ప్రాంతంలో మత్స్యకారులకు అన్యాయం జరిగితే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ముందు ఒకలా అధికారంలోకి వచ్చిన తర్వాత మరోలా మాట్లాడటం విడ్డూరం అన్నారు. వైసిపి ప్రభుత్వం ఉంటే మత్స్యకారుల పరిస్థితి ఇంత దారుణంగా ఉండేది కాదని వాసుపల్లి స్పష్టం చేశారు. మత్స్యకారులు అంటే మొదటి నుండి చిన్న చూపు చూసే చంద్రబాబు వైఖరి ఇప్పటికీ మారలేదన్నారు. బంగ్లాదేశ్ నేవీకి చిక్కిన వారు బయటకు వచ్చేసరికి ఆరు నెలలు పడుతుందని చెప్పడం దారుణం అన్నారు. మత్స్యకారులు కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే వారిని విడిపించడంతోపాటు ఆ కుటుంబాల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని వాసుపల్లి కోరారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా మాట్లాడటం జనసేన పార్టీకే సిగ్గుచేటు అన్నారు. గతంలో శ్రీకాకుళం మత్స్యకారులు పాకిస్థాన్‌లో చిక్కినప్పుడు జగన్మోహన్ రెడ్డి వీలైనంత తొందరగా వారిని విడిపించి ఆదుకున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి మత్స్యకారుల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కేవలం విశాఖ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి రూ. 152 కోట్లు విడుదల చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే అన్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బోట్లకు మంటలు ఆరకముందే ఒక్కొక్క బోటుకు రూ.40 లక్షలు నష్టపరిహారం జగన్ ఇచ్చారన్నారు. హుదూద్ సమయంలో చంద్రబాబు నష్టపోయిన బోట్లకు కేవలం 5 లక్షలు ప్రకటించి ఇవ్వలేదన్నారు. మత్స్యకారుల లబ్ధి కోసం నా చెప్పులు అరిగేలా తిరిగానని ఫలితం లేకపోయిందన్నారు. అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కోటి 30 లక్షలు తక్షణమే రిలీజ్ చేసి ఆదుకున్నారన్నారు. మత్స్యకారులు అంటే చిత్తశుద్ధి లేని చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లు ఎన్నికల ముందు డబల్ ఇంజన్ సర్కారని మోసం చేశారన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ మమకారంతో జగన్ పరిపాలిస్తే ఇదే చంద్రబాబు అహంకారంతో పాలన సాగిస్తున్నాడని దుయ్యబట్టారు. అభివృద్ధి కష్టం జగన్ మోహన్ రెడ్డిది అయితే ఆర్భాటాలు కూటమి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. కూటమి పాలన పూర్తిగా గాడి తప్పిందని జీవనం కోసం ప్రాణాలు పణంగా పెట్టి నీటి మీద సాహసం చేసే మత్స్యకారులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

కూటమిలో పవన్ కళ్యాణ్ పవర్ లేదని విమర్శించారు. తక్షణమే బంగ్లాదేశ్లో చిక్కికపోయిన మత్స్యకారులను విడిపించి నష్టపరిహారం 5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సుమారు కోటి రూపాయలు గ్రాంట్‌కి శంకుస్థాపనలు చేసిన ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా









**అన్నవరం, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు తాలూకా, శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా సుమారు కోటి రూపాయలు గ్రాంట్‌కి శంకుస్థాపనలు చేశారు. ఉదయం 10:30 కు అన్నవరం గ్రామపంచాయతీ ఆఫీస్‌ను సందర్శించారు. గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, పంచాయతీ మెంబర్లు, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు, శ్రీ సత్య గాయత్రి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. అన్నవరంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. వెలంపేటలో సుమారు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, బీసీ కాలనీలో సుమారు పది లక్షలతో సీసీ రోడ్డు, కొత్తపేట రామాలయం వద్ద మంచినీటి బోరుకి, శంకుస్థాపన మరియు గ్రామస్తులు ఎప్పటినుండో ఎదురు చూస్తున్న హిందూ స్మశాన వాటికకు సుమారు 30 లక్షలతో సీసీ రోడ్డు, శంకుస్థాపన చేసినారు తదనంతరం ఎమ్మెల్యేకి, పౌర సన్మానం, స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో చేశారు. వక్తలు శ్రీ కుమార్ రాజా, బద్ది రామారావు (మార్కెట్ యార్డు చైర్మన్) పర్వత సురేష్ సీనియర్ తెలుగుదేశం సభ్యుడు, జనసేన నాయకులు, బిజెపి నాయకుడు, కామర్స్ చిరంజీవి, ఆర్ఐ ప్రసాద్, వీర్ల సూరిబాబు, దడాల సతీష్, పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి స్టేజిని అలకరించి కొన్ని విషయాలు మాట్లాడారు. శ్రీ సత్య గాయత్రి బ్రాహ్మణ సంఘం తరపున ప్రెసిడెంటు గారు శ్రీ డి వి జె రమణమూర్తి, దేవులపల్లి మూర్తి, చామర్తి కన్నబాబు, గాదేపల్లి నాని, కేవీఎస్ ప్రసాద్ మాస్టారు, గాదేపల్లి రాజు, చాడ సుబ్బారావు, ఏ సత్య శ్రీనివాసరావు, కామర్స్ చిరంజీవి, హర్ష, మంధా రాంబాబు, సవితాల వీరబాబు, రవి మాష్టారు, గురుమూర్తి, తదితరులు పాల్గొని, రమణమూర్తి జ్యోతితో దుశ్శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమానికి కూటమి సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, ఆశిన శ్రీనివాసు, ఉపసర్పంచ్, దగ్గర ఉండి అన్ని కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేశారు. హిందూ స్మశాన వాటికకు చుట్టూ ప్రహరీ నిర్మించుటకు ఎమ్మెల్యే, ఎంపీ, గ్రాంట్ నుండి నిధులు సమకూర్చాలని కోరగా ఎమ్మెల్యే స్పందించి తప్పకుండా నెరవేరుస్తానని చెప్పడం జరిగింది.

# విజయవంతంగా కొనసాగిన వాలీబాల్ టోర్నమెంట్









**కాకినాడ, (రాజధాని వార్తలు):** జెఎన్‌యుకె క్రీడా ప్రాంగణంలో ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు) సహకారంతో జెఎన్ యుకె, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, సురంపాలెం మరియు రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సైన్సెస్, కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంట్ ది.12.12.2025 శుక్రవారం విజయవంతంగా కొనసాగింది. శుక్రవారం జరిగిన పోటీలలో తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీపై సెలాంలోని పెరియార్ యూనివర్సిటీ 3-0 తేడాతోను, విజయనగరంలోని జేఎన్టీయూ జివి పై మంగళగంగోత్రిలోని మంగళూరు యూనివర్సిటీ 3-0 తేడాతోను, కర్ణాటకలోని తుమకూరు యూనివర్సిటీపై తిరునెల్వేలిలోని మనోన్మణియం సుందరనార్ యూనివర్సిటీ 3-1 తేడాతో గెలుపొందాయి. కర్ణాటకలోని దావణగేరె యూనివర్సిటీపై కర్ణాటకలోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ 3-0 తేడాతోను, తెలంగాణలోని కాకతీయ యూనివర్సిటీపై తమిళనాడులోని భారతియార్ యూనివర్సిటీ 3-1 తేడాతోను, విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీపై బెంగళూరులోని రేవా యూనివర్సిటీ 3-2 తేడాతో గెలుపొందాయి. తంజావూర్‌లోని తమిళ యూనివర్సిటీపై చెన్నైలోని వెల్టిక్ యూనివర్సిటీ 3-0 తేడాతోను, తమిళనాడులోని జెప్పియార్ యూనివర్సిటీపై కోయంబత్తూర్‌లోని కర్పగం యూనివర్సిటీ 3-0 తేడాతోను, గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీపై మంగళూరులోని నిట్టె యూనివర్సిటీ 3-0 తేడాతో గెలుపొందాయి. చెన్నైలోని ప్రెసిడెన్సీ యూనివర్సిటీపై బెలగావిలోని వి.టి.యూ 3-0 తేడాతోను, కోయంబత్తూర్‌లోని రామకృష్ణ మిషన్‌పై కొట్టాయంలోని ఎంజీయూ 3-0 తేడాతోను, నల్గొండలోని ఎంజీయూపై కర్ణాటకలోని హసన్ యూనివర్సిటీ 3-0 తేడాతో గెలుపొందాయి. రాజమండ్రిలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ పై చెన్నై ని అన్నా యూనివర్సిటీ 3-0 తేడాతోను, కర్ణాటక లోని ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి యూనివర్సిటీపై కేరళలోని ఏపీజే అబ్దుల్ కలామ్ యూనివర్సిటీ 3-0 తేడాతో గెలుపొందినట్లు టోర్నమెంట్ కన్వీనర్ డా.జి.శ్యామ్కుమార్ మరియు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.జి.పి.రాజు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్: శాసనసభ్యులు వనమాడి కొండబాబు





**కాకినాడ సిటీ, (రాజధాని వార్తలు):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా ప్రతి శుక్రవారం నాడు ప్రత్యేకంగా ప్రజల నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు తీసుకుంటా వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

శుక్రవారం జగన్నాథపురం శాసనసభ్యులు వారి క్యాంప్ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం స్పెషల్ డేగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో గ్రీవెన్స్ డే'గా కార్యక్రమాన్ని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధంగా రూపొందించి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి: ఎమ్మెల్యే



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతైనా అవసరమని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. శుక్రవారం ఉదయం పెద్దాపురం పట్టణం లోని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు స్వగృహంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని మాట్లాడుతూ 10 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఆర్అర్బీ రహదారి పాడైన కారణంగా దాని నిర్మాణానికి చర్యలు చేపడుతున్నా మన్నారు. మహారాణి సత్రం సేవలకు సంబంధించి వాటిని మరింత విస్తృత పరుస్తూ త్వరలో కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు శంకుస్థాపన చేయను న్నట్లు చెప్పారు. ఇంకా సత్రానికి అదనపు ఆదాయం చేకూరే రీతిగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి యజమానులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా ఒక కుటుంబంగా ఉన్నారని, ప్రజల సహకారం లేకుండా తాము ఎలాంటి అభివృద్ధిని సాధించలేమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన తక్షణం పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామని, అందుకే ప్రతి శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించే కార్యక్రమం చేపడుతున్నట్టు చెప్పారు. వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, తెలుగుదేశం నాయకులు నూనె రామారావు, రంధి సత్యనారాయణ, యాళ్ల వీరబాబు, ఆరిఫ్ అలీ, బడుగు శ్రీకాంత్, కాకినాడ రామారావు, తాలబత్తుల సాయి, పెదకాపు, రేలంగి వెంకట్రావు, అరవింద్, మట్టే శ్రీనివాస్, కోరుపూరి రాజు, నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## భావి భారతంపై వర్తమాన చర్చలేవీ?

సమస్త ప్రజల వారసత్వమే చరిత్ర. అది, సంప్రదాయ ఊరుమ్మడి భూములు లేదా అధునాతన ఇంటర్నెట్ లాంటి ఒక భాగస్వామ్య వనరు. దానిని నిష్పక్షికంగా అర్థం చేసుకోవాలి, శ్రేయస్సును సమకూర్చేలా ఉపయోగించుకోవాలి. నిరంతర ప్రయోజనమున్న వనరు అది. మరి దీన్ని సక్రమంగా సార్థకం చేసుకుంటున్నామా? ఉమ్మడి వనరులను ఎవరైనా ఉపయోగించుకోవచ్చు కదా. అందుకే చరిత్ర.. రాసేవాడి, రాయించేవాడి దృక్కోణం ప్రకారం పదే పదే పునర్లిఖితమవుతూనే ఉంటుంది - తదనంతర అధ్యయనాలు, పరిశోధనలు పాత చరిత్రలలోని కల్పిత గాథలు లేదా మిథ్యా సత్యాలను సప్రమాణంగా తిరస్కరించేవరకే సుమా! ఆర్యుల చరిత్రనే తీసుకోండి. ఆర్యులు ఉత్కృష్ట జాతివారని, భారత్ తదితర దేశాలను స్వాయత్తం చేసుకుని అక్కడి ప్రజలకు 'నాగరికత' అలవర్చారని 'యూరోపియన్ చరిత్రకారులు, సిద్ధాంత స్రష్టలు ఘంటాపథంగా చెప్పారు. అంధానుకర్తలు అయిన కొంతమంది భారతీయ చరిత్రకారులు ఆ వాదాన్నే బలపరిచారు. వాస్తవమేమిటి? ఆర్యజాతి శ్రేష్ఠత అనేది ఒక మిథ్య. ఇండో- ఆర్యన్లు మన గడ్డపై అడుగుపెట్టక పూర్వమే భారతదేశంలోని చాలా ప్రాంతాలలో పురాతన నాగరికతలు వర్ధిల్లాయి. పురావస్తు తవ్వకాలలో బయల్పడిన కీళడి నాగరికత అందుకొక ఉదాహరణ (తమిళనాడులోని శివగంగ జిల్లాలో వైగై నదీ తీరాన క్రీస్తుపూర్వం 3500 సంవత్సరాల నాటికే ప్రభవించిన పట్టణ నాగరికత అది). అమెరికాను క్రిస్టోఫర్ కొలంబస్ 'కనుగొన్నాడు' అని మనం పాఠశాల చరిత్ర పుస్తకాలలో చదువుకున్నాం. అది అనేక విధాలుగా నిజం కాదు. ఇప్పుడు అమెరికాగా సుప్రసిద్ధమైన భూమిపై కొలంబస్ అడుగుపెట్టకపూర్వమే అనేక శతాబ్దాలుగా అక్కడ వేలాది స్త్రీ పురుషులు నివసించారు. సంఘటితంగా తమవైన నాగరికతలు నిర్మించుకున్నారు. కొలంబస్‌కు ఐదు సంవత్సరాల పూర్వమే ఉభయ అమెరికా ఖండాలకు నార్త్ వైకింగ్‌లు చేరుకున్నారని అధునాతన పరిశోధనలు రుజువు చేశాయి. రాజకీయవేత్తలు తమ ఇష్టానుసారం చరిత్ర ప్రస్తావించడం కద్దు. చరిత్రను తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడమే వారి లక్ష్యం. జాతీయ గేయం 'వందేమాతరం'ను కాంగ్రెస్ పార్టీ ఛిన్నాభిన్నం చేసిందని భారతీయ జనతా పార్టీ, దాని నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వమూ ఆరోపించాయి. వందేమాతరం ఎందుకు 'National Anthem' కాలేకపోయిందనే విషయమై పార్లమెంటు ఉభయ సభలలో ఒకరోజంతా చర్చ జరగాలని బీజేపీ పట్టుబట్టింది. ఆ పార్టీ తరపున చర్చలో పాల్గొన్నవారు వందేమాతరం గురించి తాము విశ్వసిస్తున్న 'చరిత్ర'ను ఏకరువుపెట్టారు. అది వక్రీకృత చరిత్ర. మరింత స్పష్టంగా చెప్పాలంటే అది 'Distory' (వక్రీకృత చరిత్ర భావనలు, వాటి కథన రీతులను మిళితం చేసే పదమది). డిస్టరీ కథనాలు వాస్తవాలను మార్చివేస్తాయి. నిర్దిష్ట భావజాలాలను పోత్సహిస్తాయి. అవగాహనలను నియంత్రిస్తాయి. తమ రాజకీయ అజెండాకు అనుగుణంగా చారిత్రక సంఘటనలకు తప్పుడు భాష్యం చెప్పడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానపాత్ర వహించారు. పార్లమెంటులో జరిగిన చర్చలో ఆయన ఇలా అన్నారు: '1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సమరం తరువాత, భారతదేశ పాలనను ప్రత్యక్షంగా చేపట్టిన బ్రిటిష్‌వారు ఈ దేశ ప్రజలను అనేక ఒత్తిళ్లకు గురిచేస్తూ అన్ని విధాలా అణచివేస్తున్నారు. అప్పుడు బంకిం చంద్ర ఛటర్జీ తన కలాన్ని ఝుళిపించారు. వలసపాలకులను సవాల్ చేశారు. వారి అధర్మ పాలనను ప్రశ్నించారు. ఆ శక్తిమంతమైన ధిక్కారం నుంచి వందేమాతరం ప్రభవించింది'. ప్రధానమంత్రి ఇంకా ఇలా అన్నారు: '1937 అక్టోబర్ 15న లక్నోలో వందేమాతరం గీతంకు వ్యతిరేకంగా మహమ్మద్ అలీ జిన్నా ఒక నినాదాన్ని లేవనెత్తారు. ముస్లింలీగ్ జారీ చేసిన నిరాధార ప్రకటనలను దృఢంగా ప్రతిఘటించలేదు. ఖండించలేదు. ఆనాడు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ వందేమాతరంను జాతీయ గీతంగా గౌరవించడంపట్ల కాంగ్రెస్ నిబద్ధతను పునరుద్ఘాటించలేదు. పైగా జాతీయ గీతంగా వందేమాతరం అర్హతను ప్రశ్నించడం ప్రారంభించారు. 1937 అక్టోబర్ 20న నేతాజీ బోస్‌కు రాసిన ఒక లేఖలో వందేమాతరంపై జిన్నా వ్యతిరేకతను అంగీకరిస్తూ 'వందేమాతరం గీతం నేపథ్యం గురించి చదివాను. ఆ నేపథ్యం ముస్లింలను రెచ్చగొట్టే విధంగా భావిస్తున్నాను' అని నెహ్రూ పేర్కొన్నారు. కాంగ్రెస్‌పై నరేంద్ర మోదీ తన దాడిని ఇంకా ఇలా కొనసాగించారు: 'దురదృష్టవశాత్తు 1937 అక్టోబర్ 26న వందేమాతరంపై కాంగ్రెస్ రాజీపడింది. జాతి చైతన్య మంత్రంగా భాసిల్లుతున్న ఆ గీతంలోని మొదటి రెండు చరణాలను మాత్రమే అంగీకరించింది. తద్వారా ముస్లింలీగ్‌కు కాంగ్రెస్ లొంగిపోయింది. ముస్లింలీగ్ నాయకుల ఒత్తిడిమూలంగా బుజ్జగింపు రాజకీయాలను అనుసరించడం ప్రారంభించింది. ఐఎన్‌సీ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్) ఎమ్ఎమ్‌సీ (ముస్లింలీగ్-మావోయిస్ట్ కాంగ్రెస్)గా అయిపోయింది' అన్నారు. 'జాతీయ గీతం వందేమాతరంను ముక్కలు చేయడం బుజ్జగింపు రాజకీయాలకు దారితీసింది. ఇది అంతిమంగా దేశ విభజనకు కారణమయింది' అని హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఇది అసంబద్ధమైన విమర్శ, సందేహం లేదు. వివాదాస్పద చారిత్రక వివరణలు ఇచ్చేవారు సైతం నమ్మశక్యం కానిదిగా భావించే ఊహాత్మక ఆలోచన అది.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 19 వినతులు

### - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 19 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభా కరరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాల యంలో సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధి కంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 19 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 1వ జోన్‌కు 01, 2వ జోన్‌కు 02, 3వ జోన్‌కు 08, 4వ జోన్ కు 02, 5వ జోన్‌కు 02, 6వ జోన్‌కు 03, 8వ జోన్‌కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను / ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లడమే గుడ్ మార్నింగ్ గంకల ధ్యేయం

### - నిద్రాహారాలు మానుకొని వార్డు అభివృద్ధి కోసం పాటు పడుతున్న గంకల కవిత అప్పారావు యాదవ్ -ఇందిరా నగర్-3లో అభివృద్ధి పనులను పరిశీలించిన గంకల కవిత అప్పారావు యాదవ్ - ఇందిరా నగర్ -3లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న చెట్లు కొమ్మలు తొలగించిన గంకల

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** వార్డును అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లడమే గుడ్ మార్నింగ్ గంకల ద్యేయమని, నిద్రహారాలు మానుకొని వార్డు అభివృద్ధి కోసం నిస్వార్ధంగా పాటు పడుతున్నా మని 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ అన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల 48వ వార్డులో గల ఇందిరానగర్–3లో అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఇందిరానగర్–3లో కమ్యూనిటీ హాల్ రెండవ అంతస్తు నిర్మాణ పనులకు, పలు ఇండ్లకు అడ్డంకిగా ఉన్న చెట్లు కొమ్మలను హార్టికల్చర్ డిపార్ట్మెంట్‌తో కలిసి తొలగిం చారు. వార్డులో ప్రజల నుంచి పలు ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని, గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటిక ప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ హార్టికల్చర్ సిబ్బందికి గంకల వార్డు ప్రజలు తరుపున ధన్యవా దములు తెలిపారు. వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు. వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల,అభివృద్ధి కార్యక్రమాల కొరకు నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత



అప్పారావు యాదవ్ కృషి పట్ల గ్రామ స్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరా నగర్–3 ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా హక్కులను భంగం కలిగిస్తే సహించేది లేదు : సిఈఓ టి.యస్.రామచంద్ర నాయుడు

### - ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ విశాఖ జాయింట్ సెక్రటరీగా జి.శ్రీకాంత్ నియామకం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖలో జరిగిన నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మానవ హక్కుల కోసం ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ చైర్మన్ సిఈఓ టి ఎస్ రామచంద్ర నాయుడు క్షుణ్ణంగా ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ ఫామ్ యొక్క విధి విధానాలు వివరించారు. దేశంలోని ఏ వ్యక్తి అయినా స్వేచ్ఛగా బతికే హక్కు ఉందని అతని హక్కులకు భంగం కలిగించినా అన్యాయంగా ఎన్ కౌంటర్‌ల పేరిట చంపినా ప్రశ్నించేందుకు రాజ్యాంగం జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేసింది తప్పు చేసిన ఏ వ్యక్తినైనా చట్టపరంగానే శిక్షించాలి కానీ చట్టాన్ని తీసుకుని ఏ విధమైన చర్యలు పాల్పడరాదు అలాంటి పరిస్థితులు తలెత్తి నప్పుడు మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి విచారిస్తుంది. సమస్యల ఎక్కడ ఉంటే అక్కడ ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ తరుపున పోరాటం చేస్తాము అని తెలిపారు అలాగే ముఖ్యంగా విశాఖకు సంబంధించి జిల్లా నూతన జాయింట్ సెక్రటరీ గా జి.శ్రీకాంత్ నియామక పత్రాలను సిఈఓ రామచంద్ర చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్ మాట్లా డుతూ తనకు ఇచ్చిన గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసు కుంటాన్నని తెలిపారు మానవ హక్కు లకు కొల్లాకోట్టే పరిస్థితిలో ఎవరు ఉన్న సరే, ఉన్నత అధికారుల దృష్టిలో పెట్టి సమస్య పరిష్కారం దొరికే వరకు పోరాడుతామని తెలిపారు. అలాగే ఈ అవకాశం ఇచ్చిన ఎన్ హెచ్ ఆర్ పిఎఫ్ రాష్ట్ర మరియు జిల్లా బృందానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌కు మెస్సి.. ఫలక్‌నుమా ప్యాలెస్ వద్ద భారీ భద్రత



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** ఫుట్‌బాల్ లెజెండ్ లియోనల్ మెస్సి 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా ఇప్పటికే కోల్‌కతాలో పర్యటించిన ఆయన మరి కాసేపట్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రానున్నారు. శంషాబాద్ నుండి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో ప్యాలెస్ వద్ద పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. మెస్సి ఆరుగంటల పాటు ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఉండనున్నారు. ప్యాలెస్‌లో గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇక్కడే సీఎం రేవంత్ రెడ్డి మెస్సిని కలవనున్నారు. మరోవైపు ఫలక్‌నుమా ప్యాలెస్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ కూడా రానున్నారు. అనంతరం ఏడు గంటలకు మెస్సితో కలిసి సీఎం రేవంత్, రాహుల్.. ఉప్పల్ స్టేడియంకు వెళ్లనున్నారు. ఫలక్‌నుమా ప్యాలెస్‌లో మెస్సి బస చేస్తూ ఉండడంతో అధికారులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. జాయింట్ సిపి తప్సీర్ ఇక్బాల్ భద్రత చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు డీజీపీ శివధర్ రెడ్డి ఇప్పటికే ఫలక్నుమ ప్యాలెస్‌కు చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తున్నారు.

# డాక్టర్ ఇంద్రాణిని మర్యాద పూర్వకంగా కలసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ



**కందుకూరు, (రాజధాని వార్తలు):** కందుకూరు పట్టణంలోని నూరు పడకల ప్రభుత్వ ఏరియా వైద్యాశాల (ధర్మాసుపత్రి)కి నూతనంగా నియమింపబడిన సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణిని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాల కొండయ్య (టీడీపీ), ముప్పల భూషయ్య (బీజేపీ), శిఖా తిరుపాలు (జనసేన) తదితరులు మర్యాద పూర్వకంగా కలసి శుభాభినందనలు తెలిపారు. ఈ నెలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, స్థానిక శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరుగు అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించవలసిన అంశాలపై సూపరింటెండెంట్‌తో చర్చించడం, ఆసుపత్రి అభివృద్ధి కోసం, రోగులు, వారి సహాయకుల సంక్షేమం కోసం తీసుకోవలసిన వసతులు, ఇతర జాగ్రత్తల విషయమై డాక్టర్ ఇంద్రాణితో కమిటీ సభ్యులు చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ వైద్యాశాల అభివృద్ధికి అదే సమయంలో వైద్యాశాలకు వచ్చి వెళ్లే రోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయడం జరుగుతుందని తెలిపారు.

# రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన అధ్యక్షులు జక్కంపూడి రాజా - భూమన అభినయ్ రెడ్డికి శివయ్య ప్రసాదాలు అందజేత



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ ఆత్మీయ సమావేశం తిరుపతిలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో శుక్రవారం జోన్ – 4 అధ్యక్షులు భూమన్ అభినయ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు జిల్లాల యువజన అధ్యక్షులు యువజన విభాగ మండల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర యువజన అధ్యక్షులు జక్కంపూడి రాజా రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ భూమన్ అభినయ్ రెడ్డికి శ్రీకాళహస్తి నియోజక వర్గపు అధ్యక్షులు సురా వారి సురేష్, పట్టణ యువజన అధ్యక్షులు మల్లెం బాకం ముని కృష్ణారెడ్డిలు వారిని కలంకారి వస్త్రముతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసన్నాంబికా సమేత శ్రీ వాయు లింగేశ్వర స్వామి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు యువజన విభాగ అధ్యక్షులు గరటారెడ్డి, పుదురు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నభా బర్త్ డే బాష్.. ఎంత క్యూట్‌గా ఉందో!



హీరోయిన్ నభా నటేష్ గురించి అందరికీ తెలిసిందే. కన్నడ భామనే అయినా తెలుగులో మంచి గుర్తింపు సంపాదించుకున్నారనే చెప్పాలి. అందం, అభినయం సమపాళ్లలో ఉన్న అమ్మడు.. తనకంటూ టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో స్పెషల్ ఫ్యాన్ బేస్‌ను సొంతం చేసుకున్నారు. రీసెంట్‌గా తన పుట్టినరోజును జరుపుకున్నారు. నిన్ననే తన పుట్టినరోజు జరుపుకున్న నభా నటేష్.. రీసెంట్‌గా సోషల్ మీడియాలో సెలబ్రేషన్స్ పిక్స్ ను షేర్ చేశారు. కేక్ కటింగ్ ఫోటోలను పోస్ట్ చేయగా.. అవి ఫుల్ వైరల్ అవుతున్నాయి. ఫ్యామిలీతో పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకున్న అమ్మడు.. ఏదో కేఫ్ లో కట్ చేసినట్లు కనిపిస్తున్నారు. ఆ తర్వాత అంతా కలిపి లంచ్ చేసినట్లు అర్ధమవుతుంది. నభా నటేష్ పోస్ట్ చేసిన బర్త్ డే సెలబ్రేషన్స్ పిక్స్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతుండడంతో అభిమానులతోపాటు అనేక మంది నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు. బిలేటెడ్ బర్త్ డే విషెస్ చెబుతున్నారు. మోడ్రన్ డ్రెస్‌లో అమ్మడు చాలా క్యూట్‌గా ఉన్నారని చెబుతున్నారు. తన లుక్స్‌తో మెస్మరైజ్ చేస్తున్నారని అంటున్నారు. ఇక నభా నటేష్ సినీ కెరీర్ విషయానికొస్తే.. కన్నడలో ప్రముఖ నటుడు శివరాజ్ కుమార్ హీరోగా నటించిన వజ్రకాయ మూవీతో కథానాయికగా ఇంట్రడ్యూస్ అయింది. ఆ తర్వాత 2018లో టాలీవుడ్ యంగ్ హీరో సుధీర్ బాబు నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు నభా నటేష్. పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన నభా.. అప్పుడే లైమ్ లైట్‌లోకి వచ్చారని చెప్పాలి. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె సొంతమయ్యాయి. డిస్కో రాజా, అదుగో, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో తదితర సినిమాల్లో నభా నటేష్ నటించగా.. యాక్టింగ్ కు మంచి మార్కులు పడ్డాయి. కానీ ఆ సినిమాలేవీ హిట్ కాలేదు. దీంతో ఛాన్స్‌లు తగ్గాయి. ఇంతలో ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడు తిరిగి కోలుకొని వరుసగా సినిమాలను లైనప్‌లో పెట్టిన అమ్మడు.. చివరగా డార్లింగ్ మూవీలో మెరిశారు. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయింది. ప్రస్తుతం నిఖిల్ హీరోగా రూపొందుతున్న స్వయంభులో యాక్ట్ చేస్తున్నారు. వచ్చే ఏడాది ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.

# వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి.. సక్సెస్ అయిన టాప్ 5 సెలబ్రిటీస్ వీరే!




సెలబ్రిటీలు ఒకవైపు హీరోలుగా, హీరోయిన్లుగా సినిమాలలో కొనసాగుతూనే.. మరొకవైపు పలు ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. రెండు చేతలా సంపాదిస్తున్నారు. అంతేకాదు ఇంకొంతమంది సినిమాల ద్వారా వచ్చిన డబ్బును వ్యాపార రంగంలో పెట్టుబడిగా పెట్టి భారీగా ఆదాయాన్ని పొందుతున్న విషయం తెలిసిందే. ఇంకొంతమంది రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులుగా పెడుతున్నారు. అలా సినిమాల ద్వారా వచ్చిన డబ్బును రెట్టింపు చేసుకోవడానికి వివిధ మార్గాలను ఎంచుకుంటున్న విషయం తెలిసిందే. ఇంకొంతమంది ట్రెండ్ కు తగ్గట్టుగా వ్యాపారాలు మొదలుపెట్టి తమకంటూ క్రేజ్‌తో పాటు ఆదాయాన్ని కూడా పెంపొందించుకుంటున్నారు. ఇకపోతే ఈ ఏడాది కూడా కొంత మంది హీరోయిన్స్ వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి తమ ఆదాయాన్ని రెట్టింపు చేసుకుంటూ తమ అభిరుచిని కూడా చాటుకుంటున్నారు. ముఖ్యంగా దుస్తుల వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి సత్తా చాటుతున్న టాప్ 5 స్టార్ హీరోయిన్స్ ఎవరో ఇప్పుడు చూద్దాం.. ప్రముఖ హీరోయిన్ సమంత స్టార్ హీరోయిన్గా పేరు సొంతం చేసుకుంది. గత కొంతకాలంగా వ్యక్తిగతంగా ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న ఈమె.. ఎట్టకేలకు బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరును వివాహం చేసుకొని కొత్త జీవితంలోకి అడుగు పెట్టింది. ఒకవైపు హీరోయిన్‌గా.. మరొకవైపు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థను కూడా స్థాపించి సినిమాలు చేస్తోంది. ఇకపోతే ఇది వరకే సాకీ అనే దుస్తుల బ్రాండ్‌ను ప్రారంభించిన ఈమె.. ఈ ఏడాది ట్రూలీ ఎస్ఎంఎ అనే మరో దుస్తుల బ్రాండ్‌ను స్థాపించింది. ఈ బ్రాండ్ ద్వారా అన్ని వర్గాల వారికి ధరించడానికి అనుకూలంగా ఉండే దుస్తులను రూపొందించడమే లక్ష్యంగా ఈ బ్రాండ్ ను స్థాపించింది. ఒకవైపు వైవాహిక జీవితాన్ని.. మరొకవైపు మాతృత్వాన్ని అనుభవిస్తూ ఇంకొక వైపు సినిమాలలో హీరోయిన్గా నటిస్తూ బిజీగా మారిన ఆలియా భట్ వ్యాపారంగంలోకి కూడా అడుగుపెట్టిన విషయం తెలిసింది. ఎడ్ - ఎ - మమ్మా అనే దుస్తుల బ్రాండ్‌ను స్థాపించిన ఈమె.. ఈ బ్రాండ్ ద్వారా పిల్లల కోసం ప్రత్యేకంగా దుస్తులను తయారు చేస్తున్నారు. ముఖ్యంగా ఒక్క సంవత్సరం లోనే ఈ బిజినెస్ 150 కోట్లకు చేరుకుంది. ఇక ఇందులో రిలయన్స్ సగం పెట్టుబడులు పెట్టింది. మానుషి చిల్లర్.. బాలీవుడ్ నటిగా పేరు సొంతం చేసుకున్న మానుషి చిల్లర్ ద్వీప్ అనే స్విమ్ వేర్ బ్రాండ్‌ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ కు సంబంధించిన దుస్తులను ఎప్పటికప్పుడు ఇన్స్టా అకౌంట్లో షేర్ చేస్తోంది. పైగా ఈ స్విమ్ వేర్‌ను ఈమె ధరించి సొంతంగా ప్రమోషన్ కూడా చేస్తోందని చెప్పవచ్చు. అమైరా దస్తూర్.. ప్రముఖ నటి అమైరా దస్తూరు లూనార్ డేడ్రీమ్జ్ అనే దుస్తుల బ్రాండ్ ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ ద్వారా లాంజ్ వేర్ అలాగే నైట్ వేర్ దుస్తులను ప్రారంభించింది. ముఖ్యంగా ఇంటిలో ధరించే సౌకర్యవంతమైన దుస్తులపైన ఈమె దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. స్టైలిష్‌గా సౌకర్యవంతంగా ఉండే దుస్తులను అందించడమే లక్ష్యంతోనే ఈ బ్రాండ్‌ని స్థాపించింది ఈ ముద్దుగుమ్మ. శ్వేతా బసు ప్రసాద్.. ప్రముఖ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న ఈమె షార్ప్ అనే దుస్తుల బ్రాండ్ ను స్థాపించింది. ఈ బ్రాండ్ ద్వారా సంగీతం అలాగే ఫ్యాషన్‌ను మిళితం చేస్తూ ఐక్యతను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ దుస్తులను తయారు చేస్తున్నారు. ఇందులో సంగీత ప్రేరణతో కూడిన టీ షర్టు అలాగే యాక్ససరీస్ ఈ బ్రాండ్ ద్వారా మనకు లభ్యమవుతున్నాయి.


# విజయ్‌కు మర్చిపోలేని సర్‌ప్రైజ్ ఇస్తా!



కోలీవుడ్ హీరో దళపతి విజయ్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఆయన నుంచి ఏదైనా కొత్త సినిమా వస్తుందంటే చాలు ఎప్పుడెప్పుడు ఆ సినిమాను థియేటర్లలో చూస్తామా అని అతని ఫ్యాన్స్ వేయి కళ్లతో ఎదురు చూస్తుంటారు. అలాంటి విజయ్ ఇప్పుడు సినిమాలకు స్వస్తి చెప్పనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన చేస్తున్న జన నాయగన్ సినిమానే ఆఖరి సినిమా అంటున్నారు. విజయ్ తన ప్రయాణాన్ని సినిమాల నుంచి రాజకీయాల వైపు మళ్లించి పూర్తి స్థాయి రాజకీయాల్లోకి వెళ్లాలనుకున్నారు. అందులో భాగంగానే ఇకపై సినిమాలకు దూరంగా ఉండాలని విజయ్ డిసైడ్ అవ్వగా, ఆయన హీరోగా ఆఖరిగా రానున్న సినిమా జన నాయగన్‌పై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఈ సినిమాకు హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. జనవరి 9న జన నాయగన్ రిలీజ్ విజయ్ ఆఖరి సినిమాగా రూపొందుతున్న జన నాయగన్ సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. విజయ్ రాజకీయాల్లోకి వెళ్లాక సినిమాలు మానేస్తారనే వార్త ఎంతోమంది అభిమానుల్ని నిరాశ పరచగా, ఈ విషయంపై ఇప్పటికే చాలా మంది తమ బాధను వ్యక్తపరిచారు.

అయితే తాజాగా సౌత్ మ్యూజిక్ సెన్సేషన్, జన నాయగన్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ ఈ విష యంపై మాట్లాడారు. ఆ విషయంలో చాలా బాధగా ఉంది జన నాయగన్ ఆడియో రిలీజ్ ఫంక్షన్‌ను చాలా భారీగా ప్లాన్ చేశామని, ఆ ఈవెంట్‌లో ఫ్యాన్స్‌కు చాలా సర్‌ప్రైజ్‌లుంటాయని, ఓపెన్ స్టేడియంలో జరగనున్న ఈ ఈవెంట్‌లో తాను కూడా విజయ్ కోసం ఓ సర్‌ప్రైజ్‌ను ప్లాన్ చేశానని, అన్నీ బావున్నా ఈ మూవీ ఆయనకు లాస్ట్ ఫిల్మ్ కావడం తనకు చాలా బాధగా ఉందని, ఈ ఈవెంట్‌లో విజయ్ ఎప్పటికీ మర్చిపోలేని విధంగా సర్‌ప్రైజ్ చేస్తానని, ఆ ఈవెంట్‌లో విజయ్ సినిమాలైన మాస్టర్, లియో, బీస్ట్‌తో పాటూ జన నాయగన్‌లోని సాంగ్స్‌ను కూడా లైవ్‌లో పెర్ఫార్మ్ చేయనున్నట్టు అనిరుధ్ చెప్పారు.

# నోరా భంగిమలకు మతి చెడిపోవాలంతే!



బాహుబలి మనోహరిగా ఎప్పటికీ ప్రజల హృదయాలలో స్థిరమైన స్థానం సంపాదించింది నోరా ఫతేహి. తనదైన అందం, డ్యాన్సింగ్ ప్రతిభతో ఈ బ్యూటీ భారీ ఫాలోయింగ్‌ని ఆస్వాధిస్తోంది. ఇటీవల పెద్దతెరపై అవకాశాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వరుసగా బుల్లితెర రియాలిటీ షోలతో బిజీ అయిపోయిన నోరా తన కెరీర్- లైఫ్ మ్యాటర్స్‌లో రాజీ అన్నదే లేకుండా నిరంతరం ప్రయోగాలు చేస్తోంది. డిసెంబర్ 31 మిడ్ నైట్ సెలబ్రేషన్స్ కోసం నోరా ఫతేహి ఇప్పటి నుంచే ప్రిపేర్ అవుతోంది. ఈ బ్యూటీ కొత్త సంవత్సర పార్టీ నైట్ లో డ్యాన్స్ చేసేందుకు ఒప్పందం కుదుర్చుకునే పనిలో ఉందని కూడా సమాచారం. ఇలాంటి సమయంలో చాలా ముందుగానే అసలు పార్టీ సాంగ్ ఎలా ఉంటుందో ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. తాజాగా షేర్ చేసిన ఫోటోగ్రాఫ్స్‌లో నోరా అదిరిపోయే డిజైనర్ టాప్, థై స్లిట్ దుస్తులలో కనిపించగా, తనతో పాటే గ్రూప్ డ్యాన్స్ చేస్తున్న వ్యక్తులంతా బ్లాక్ డిజైనర్ దుస్తులను ధరించారు. వేదికపై నాకు ఇష్టమైన కొన్ని క్షణాలు! నా మొత్తం UNTOLD ప్రదర్శనను నా యూట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ చేసాను.. చూడండి అంటూ ఫైర్ ఈమోజీలను నోరా షేర్ చేసింది. ప్రస్తుతం నోరా ఫతేహి స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారుతోంది. తాజా గెటప్‌లో నోరా హిప్ షేక్ చేస్తూ కెమెరాలకు ఇచ్చిన ఫోజులు కూడా వైరల్ అవుతున్నాయి. టోన్డ్ ఫిజిక్‌తో నోరా స్టన్నింగ్ అప్పియరెన్స్ ప్రధానంగా హైలైట్ అవుతోంది. నోరా కెరీర్ మ్యాటర్ కి వస్తే, థామా అనే సినిమాలో కనిపించిన సంగతి తెలిసిందే. తదుపరి కేడి - ది డెవిల్, కాంచన 4 అనే చిత్రాలలో నటిస్తోంది. ఏడాది క్రితం విడుదలైన వెబ్ సిరీస్ ది రాయల్స్‌లో తన అద్భుత నటనకు నోరా ప్రశంసలు అందుకుంది.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కఠినంగా అమలు చేయండి

## - బాధితులకు అండగా నిలిచి సత్వర న్యాయం చేసి భరోసా కల్పించాలి : ఆర్డీఓ కే.మాధవి






**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఎస్ సి ఎస్.టి. అత్యాచార కేసుల విచారణ త్వరితగతిన పూర్తి చేసి దోషులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకుని బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం డిఆర్ఓ అధ్యక్షతన 4వ త్రైమాసిక ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్ట జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులను సత్వరంగా పరిష్కరించే దిశగా అధికా రులు పనిచేయాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల పట్ల స్వయంగా విచారించి తక్షణమే పరిష్కారం చూపుతూ నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను చూపడంతో పాటు, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి చట్ట ప్రకారం బాధితులకు అండగా నిలవాలన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టి సమీక్షించిన ప్రతి అంశానికి త్వరితగతిన పరిష్కార మార్గాలను చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపేలా న్యాయం చేకూర్చాలన్నారు. గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆయా శాఖల సమాధానాలను పరిశీలించిన అనంతరం జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులు త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో అవసరమైన కుల సర్టిఫికె ట్లను రెవెన్యూ అధికారులు వెంటనే విచారించి జారీ చేయాలన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి గత సమావేశ మినిట్స్ పై తీసుకున్న చర్యలను సభ్యులకు వివరించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు ప్రధాన లక్ష్యం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై జరిగే దౌర్జన్యాలు, అవమానాలు, హింసను పూర్తిగా అరికట్టి బాధితులకు తక్షణ న్యాయం, రక్షణ కల్పించడమేనని తెలిపారు.

కులం పేరుతో అవమానించడం, హింస, సామాజిక బహిష్కరణ, భూముల ఆక్రమణ, శారీరక మానసిక వేధింపులు వంటి ప్రత్యేకమైన చర్యలను అట్రాసిటీగా గుర్తించి వాటికి కఠిన శిక్షలు విధించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యమ న్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల గౌరవం, భద్రత, సమాన హక్కులు రాజ్యాంగబద్ధంగా అమలయ్యేలా ఒక ప్రత్యేక చట్టం రూపంలో రక్షణ కల్పిస్తుందన్నారు. ముఖ్యంగా పోలీసు, సామాజిక సంక్షేమ శాఖ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు చట్టపరంగా బాధ్యత వహిస్తున్నా రన్నారు. జిల్లా వ్యాప్తంగా 43 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వీటిలో 30 కేసులు ఎఫ్ఐఆర్ దశలోనూ 12 కేసులు చార్జిషీటు దశలోను ఉన్నాయని ఒక కేసు పోస్టుమార్టం దశలో ఉందన్నారు. వీటి నష్టపరి హారాలకు సంబంధించి రూ. 35, 50,000 బడ్జెట్ మంజూరు కావాల్సి ఉందని తెలిపారు. కమిటీ సభ్యులు ప్రసంగిస్తూ వసతి గృహాలలో పారిశుద్ధ్యం, త్రాగునీరు మౌలిక సదుపాయాలు వంటి కొరత ఉందని, బాలికలకు సంబంధించి మొబైల్‌కు ఎడిట్ అవ్వకుండా విద్యపై దృష్టిని కేంద్రీకృతం చేసేలా ఉపాధ్యాయులు, సంక్షేమ అధికారులు కృషి చేయాలని అదే విధంగా లైంగిక వేధింపులకు గురికాకుండా అవగాహన పెంపొందించాలని సభ్యులంతా కోరారు. దీనిపై డిఆర్ఓ మాట్లాడుతూ త్వరలో వసతి గృహ సంక్షేమ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ వసతి గృహాలలో త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు ఎస్పీ ప్రసాద్, ఆర్డీవోలు పి శ్రీకర్, దేవరకొండ అఖిల, డీఎస్పీలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై కఠిన చర్యలు తప్పవు

## - మానవహారం అవగాహన ర్యాలీ



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** బాల్యవివాహాలను ఎవరు ప్రోత్సహించినా, సహకరించిన బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం వక్షో చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్రావు, కే శ్రీనివాసరావు, జే విజయ తదితరులు పేర్కొన్నారు. బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సామర్లకోట మండలం ఉండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ కూర్మా రావు అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులకు బాల్య వివాహ ముక్తభారత్‌పై అవగాహన కార్యక్రమాలు జిల్లా బాలల పరిరక్షణ విభాగం క్రాప్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టారు. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధికారులు వెంకట్రావు కే శ్రీనివాసరావు జై విజయాలు మాట్లా డుతూ ప్రతి పౌరుడు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, బాలిక విద్యకు మద్దతుగా తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ, మానవహారం, అవగాహన ర్యాలీ క్రాప్ కోఆర్డినేటర్ బి కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పోలీస్ నెంబర్ 112 ఉమెన్ హెల్ప్ లైన్ 181 కి సమాచారం ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు అబ్దుల్ క్రాఫ్ సి ఎస్ డబ్ల్యూ బి లక్ష్మి హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగారు, వెండి పుష్పాలతో మరిడమ్మ అమ్మవారికి పూజలు

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం గ్రామ దేవత అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో బంగారు వెండి పుష్పాలతో మరిడమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతీ కరమైన రోజు కావడంతో ఉదయం నుంచి ఆలయంలో మరిడమ్మ అమ్మవారికి విశేష పూజలు చేపట్టారు. దానిలో భాగంగానే ఆలయ కార్యనిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమీషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో బంగారు, వెండి పుష్పాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో అమ్మవారికి శుక్రవారం సందర్భంగా విశేష పూజలను, అభిషేకాలను నిర్వహించారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ పూజల్లో ఆలయ అధికారులు, సిబ్బంది, ఆలయ ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - అమలాపురం మున్సిపల్ హై స్కూల్‌ను పరిశీలించిన డీఈఓ నాగేశ్వరరావు






**అమలాపురం, (రాజధాని వార్తలు):** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణులు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి నాగే శ్వరరావు విద్యార్థులను కోరారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన విద్యాశాఖధికారిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌ను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మీరంతా 100% ఉత్తీర్ణత సాధించేలా కష్టపడి చదవాలని, ప్రత్యేక తరగతులకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమైన డిఇఓ అకాడమీక్‌గా అన్ని విషయాలలో అప్రమత్తంగా ఉండాలని 10వ తరగతి విద్యార్థులకు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీచర్చ్ అండ్ ట్రైనింగ్ వారు ఇచ్చిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ కచ్చితంగా అమలు చెయ్యాలని అందులో ఎలాంటి మార్పు ఉండకూడదని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల్లో మన జిల్లా మొదటి స్థానంలో నిలవాలని అందుకు ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు డీఈఓ నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. అమలాపురం డిప్యూటీ విద్యాశాఖ అధికారి జి సూర్య ప్రకాశం, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె.ఘన సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో ధూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు

**అమలాపురం, (రాజధాని వార్తలు):** ట్రాక్టర్ కొనుగోలు విషయంలో తలెత్తిన వివాదంలో ఓ వ్యక్తిని కులం పేరుతో ధూషించిన సంఘటనపై ఐ.పోలవరం పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేశారు. ఈ సంఘటనకు సంబందించి వివరాలిలా ఉన్నాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం జి.వేమవరం చిన్నకొడప కాలువగట్టుకు చెందిన వినకోటి రాజశేఖర్ తనకున్న పాత మోడల్ ట్రాక్టర్‌ను విక్రయించి మరో కొత్త మోడల్ ట్రాక్టర్ కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో రామచంద్రపురంకు చెందిన మెకానిక్ తానింకి అర్జున రావు ద్వారా విక్రయానికి ఉన్న మరో ట్రాక్టర్‌ను ఇరువురు వెళ్లి చూశారు. రామచంద్రపురంకు చెందిన గొడవర్తి వీరవెంకట సత్యనారాయణ మూర్తి అలియాస్ బుధ్ధుడుకు చెందిన 2017 మోడల్ మహింద్ర ట్రాక్టర్ నచ్చడంతో రాజశేఖర్ వద్దనున్న 2013 మోడల్ ట్రాక్టర్‌ను గొడవర్తి వీరవెంకట సత్యనారాయణ మూర్తికి ఇచ్చేలా, వీరవెంకట సత్య నారాయణ మూర్తి వద్దనున్న 2017 మోడల్ ట్రాక్టర్‌ను రాజశేఖర్ తీసుకునేలా ఎక్స్ఛేంజ్ చేసుకుని సత్యనారాయణమూర్తికి రూ.లక్షా నలభైవేలు అదనంగా రాజశేఖర్ చెల్లించేలా బేరం కుదుర్చుకు న్నారు. ఈక్రమంలోనే ముందస్తుగా రూ.45 వేలు రాజశేఖర్ తన భార్య ఫోన్ పే నుంచి సత్యనారాయణమూర్తికి చెల్లించాడు. ట్రాక్టర్‌ను తన పేరున ట్రాన్స్ఫర్ చేశాక మిగిలిన రూ.98 వేలును చెల్లించి ట్రాక్టర్‌ను తన ఇంటికి తెచ్చుకున్నానని రాజశేఖర్ తెలిపాడు. అయితే నవంబర్ 30న తాను ఇంటి వద్ద లేని సమయంలో మెకానిక్ తానింకి అర్జున రావు, ట్రాక్టర్ అమ్మిన గొడవర్తి వీరవెంటక సత్య నారాయణలు వచ్చి దౌర్జన్యం చేసి తాను ఒప్పందం ప్రరకారం డబ్బు మొత్తం చెల్లించినా ఇంకా లక్ష రూపాయలు ఇవ్వాలని ట్రాక్టర్‌ను పట్టుకెళ్లి పోయారని రాజశేఖర్ వాపోయాడు. ఈ విషయంపై వెళ్లి అడగ్గా కులం పేరుతో తనను ధూషించడమే కాకుండా సత్యనారాయణ దాడిచేశాడని ఫిర్యాదులో బాధితుడు రాజశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై నిందితుడు గొడవర్తి వీరవెంటక సత్యనారాయణపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు అడ్వకేట్ నక్కా మౌర్యసింగ్ తెలిపారు.

# ఘనంగా కాలభైరవ జయంతి పూజలు





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర ఆలయంలో శుక్రవారం బహుళ అష్టమి సందర్భంగా కాలభైరవ జయంతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగాణంలోని శ్రీ కాలభైరవ స్వామికి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు దేవస్థానం అర్చకులు సన్నిధిరాజు వెంకట రమణ, చెరుకూరి సుందరరామయ్య, శ్రీకాకులపు సత్యనారాయణ, వేద పండితులు వేమూరి సోమేశ్వర శర్మ, అల్లకి రాజగోపాల శర్మ స్వామి వారికి విశేష అభిషేకములు, పూజలు నిర్వహించియున్నారు. పూజల అనంతరం స్వామివారిని ప్రత్యేక రీతిన అలంకరించి భక్తుల దర్శనార్థం సిద్ధం చేశారు. అనంతరం భక్తులకు ప్రత్యేక ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామర్లకోట పట్టణ వాస్త వ్యులు – ఆధ్యాత్మిక కోలాటం గురువు బి హరికృష్ణ శిష్య బృందం అయిన శ్రీ పాండురంగ కోలాటం, శ్రీ కాశి విశ్వేశ్వర కోలాటం, శ్రీ జై భవాని కోలాటం వారిచే ఆలయంలో కోలాటం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కంటే జగదీష్ మోహన్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాద రావు, తాతపూడి సత్య అరుణ్ వంశీ, గొల్తి సత్యనా రాయణ, కొండపల్లి సత్యవేణి, మందపల్లి భాను వెంకట పద్మ, బాడితిమాని త్రిమూర్తులు, అందుగుల జార్జ్ చక్రవర్తి, పట్టణ పరిధిలోని ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గొడ్డటిపాలెంలో తడి – పొడి చెత్త సేకరణకు చర్యలు



**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం గొడ్డటిపాలెం గ్రామ పంచాయతీలో ఇం టింటా తడి, పొడి చెత్తలను వేరు చేసి సేకరించే విధానాన్ని అమలు చేసేవిధంగా డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు చర్యలు తీసుకుంటు న్నారు. బుధవారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి, వర్మీ కంపోస్ట్ తయారీ ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూర్చుకునే అవకాశా లను వివరించారు. ఇంటి పన్నుల చెల్లింపు, స్వర్ణ పంచాయతీ పారదర్శకత వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. గ్రామంలో పారిశుధ్యం, రక్షిత మంచినీటి సరఫరా విభాగాలను పరిశీలించిన ఎంపీడీవో, ప్రజలకు మంచి పాలన అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గుడిమల్లం ఆలయం చైర్మన్ గిరిపై మరోసారి

## బత్తల గిరిబాబు : ఎమ్మెల్యే బొజ్జలకు కృతజ్ఞతలు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** భారతదేశంలోని తొలి శివాలయం అయిన ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన శ్రీ పరశు రామేశ్వర స్వామివారి ఆలయ చైర్మన్ పదవి కోసం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో, ఆశీస్సులతో మరోసారి ఆలయ చైర్మన్‌గా గిరిబాబు నాయుడు నియమితులైయ్యారు. ఇప్పటికే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దిశా నిర్దేశంతో గుడిమల్లం ఆలయ చరిత్ర తెలిపే పుస్తకాలు ప్రచురించి ప్రముఖులను, దాతలను ఆశ్రయిస్తూ ఆలయ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా ఎమ్మెల్యే సహాయ సహకారంతో రెండుకోట్ల 50 లక్షల రూపాయలతో గుడిమల్లం ఆలయానికి రింగ్ రోడ్డును నిర్మించడానికి జిల్లా కలెక్టర్ నుంచి నిధులు మంజూరు చేయించుకోవడంలో సఫలీకృతులయ్యారు. మొత్తం మీద గుడిమల్లం ఆలయ మాజీ చైర్మన్‌గా పనిచేసిన అనుభవంతో భక్తులు అవసరాలపై వున్న అనుభవంతో చైర్మన్‌గా నియమితులైన బత్తల గిరిబాబు ఆలయ ఆవరణలో వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. అదేవిధంగా భక్తులకు అవసరమైన క్యూలైన్లు ఏర్పాటు, భోజన వసతి కల్పించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా తన తండ్రి మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఏ విధంగా అయితే దీప దూప నైవేద్యాలకు నోచుకోని శ్రీకాళహస్తి దేవస్థానం అభివృద్ధి చేశారో, అదేవిధంగా గుడిమల్లం ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కంకణం కట్టుకున్నారు. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో మూడు లక్షల రూపాయల ఆదాయం ఉన్న ఆలయానికి భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడా నికి విశేషంగా కృషి చేశారు. ప్రస్తుతం ఆలయంలో 90 లక్షలు నుండి కోటి రూపాయలు వరకు మిగులు ఆదాయం ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద మాజీ గుడిమల్లం ఆలయ చైర్మన్‌గా బత్తల గిరినాయుడు మరోమారు గుడిమల్లం ఆలయ చైర్మన్‌గా నియమితులు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ భద్రతకు పెద్దపీట వేసిన నాయకుడు

## అటల్ బిహారీ వాజ్‌పేయి : కోలా ఆనంద్

### - విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని పిలుపు





**రేణిగుంట, (రాజధాని వార్తలు):** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి మచ్చలేని నాయకుడని, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పేర్కొ న్నారు. రేణిగుంట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన బీజేపీకి వాజపేయి వ్యవస్థాపకుడు అన్నారు.

దేశంలో హైవే నిర్మాణ విప్లవానికి శ్రీకారం చుట్టిన మహానేత వాజ్‌పేయి అన్నారు. నేషనల్ హైవే అభివృద్ధి రూప కర్తగా ఆయన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన సుపరిపాలన, నైతికత, ప్రజా భద్రత పట్ల చూపిన అంకితభావం ఈ తరం నాయ కులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ నెల 14న సాయంత్రం 3 గంటలకు రేణిగుంట మర్రిగుంట నేషనల్ హైవే కూడలి వద్ద అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ, అనంతరం బహిరంగ సభను విజయవంతం చేయాల ని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కునాటి నాగరాజు, బాగీతి వెంకటేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధి, అంటు వ్యాధి కాదు

**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ తేజస్విని ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు తూకివాకం పంచాయతీ ఎస్ ఆర్ పట్టెడ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మరియు రేణిగుం టలోని తపస్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలలో మరియు రేణిగుం టలోని వినాయక నగర్‌లో ఇంటింటికి తమ ఆరోగ్య సిబ్బందితో కలిసి తిరుగుతూ ఇటీవల రాష్ట్రంలో ప్రజారోగ్యానికి భంగకరంగా మారిన బుష్ ఫీవర్ అని పిలువబడే స్క్రబ్ టైఫస్ వ్యాధి పైన, సీజనల్ వ్యాధులు డయేరియా, టైఫాయిడ్, నులిపురుగుల వ్యాధులు, దోమల వ్యాధులు మలేరియా, డెంగ్యూ,చికున్గున్యా, బోదవ్యాధి, మెదడు వాపు మొదలగు వ్యాధులపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.స్క్రబ్ టైఫస్ ఓరియెన్షియా షుషుగముషి అనే బాక్టీరియా ద్వారా సంక్రమిస్తుందని, ఇది అంటువ్యాధి కాదని, ఈ బాక్టీరియా చిగ్గర్ మైట్స్/పిడుదులు/ మిణ్ణల్లులు/ చిదు ములు అనే కీటకాల లార్వాలలో ఉండి అవి కుట్టడం ద్వారా ఈ బాక్టీరియా శరీరంలో ప్రవేశించినప్పుడు స్క్రబ్ టైపస్ వ్యాధి వస్తుందని, అధిక జ్వరం, చలి, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పితో పాటు మైట్స్ కుట్టిన చోట దురద, పుండ్లు, మచ్చలు ఏర్పడడం, ఈ వ్యాధి లక్షణాలని, సకాలంలో చికిత్స అందిస్తే, ఎలాంటి ఇబ్బంది ఉండదని సూపర్వైజర్ కామరాజు చెప్పారు. ఎలుకలు, పందికొక్కులు, చుంచులు, చిట్టెలుకలను నిర్మూలించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. వీటిపై నివసించే మైట్స్ కు సంబంధించిన లార్వాలు నేల, గడ్డియందుంటాయని, అలాంటి చోట కూర్చోవటం, నిద్రించటం చేయరాదని పేర్కొన్నారు.ఇళ్ళ చుట్టు ప్రక్కల ఉన్న గడ్డి, చెట్ల గుబుర్లను తొలగించి, రోడెంట్స్ కన్నములను పూడ్చి వేయడం మంచిదని పేర్కొన్నారు. ఈ స్క్రబ్ టైఫస్ వ్యాధి వ్యాప్తి నివారణకు



ఎలుకలు, పందికొక్కులు, చుంచులు తిరుగాడే నేలగడ్డి,చిన్న గుబురు మొక్కలు ఉన్న ప్రాంతాల్లో ఆర్గానో పాస్ఫరస్/సింథటిక్ పైరిత్రాయిడ్స్/ డి డి టి/గమాక్సిన్/మలాథియాన్ (25% వాటర్ సాల్యుబుల్) మందులను పిచికారీ చేయాలని సూచించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రజలు తమ ఇండ్లు, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఏవైనా కీటకాలు కుట్టిన వెంటనే పరీక్షలు చేయించు కోవాలని,వ్యాధి తీవ్రత పెరగకముందే వైద్య నిపుణుల సలహాలు, సూచనలతో పాటుగా చికిత్స పొందడం ఉత్తమం అని పేర్కొన్నారు. స్క్రబ్ టైఫస్ అనుమానిత రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు తిరుపతి లోని రుయా మరియు స్విమ్స్ ఆసుపత్రులలో ఉచితంగా చేస్తారని తెలియజేశారు. ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు చిన్న చిన్న కీటకాలు కుడితే మృత్యువాత పడే స్థాయికి ప్రజల ఆరోగ్య పరిస్థితి రాకూడదని, వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సలహా సూచనలు పాటించేలా ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండడమే దీనికి సరైన మార్గమని కామరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు విజయలక్ష్మి, పద్మ, ఎమ్ఎల్హెచ్పీ మేఘన, ఆశా కార్యకర్తలు విజయ లక్ష్మి, శ్రీ దేవి, గీతాంజలి పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు, సబ్ యూనిట్ అధికారి వెంకటయ్య పాల్గొన్నారు.

# సుపరిపాలనకు నిలువెత్తు నిదర్శనం వాజ్‌పేయి

### - విగ్రహ ఆవిష్కరణకు భారీగా తరలిరండి : బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పిలుపు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు కలిసి భారీ సంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 10.00 గంటలకు అధ్యక్షులు బాగీతి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన శ్రీకాళహస్తి రూరల్ మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో చిరస్థాయిగా నిలిచిపోయే మహనీయుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అని కోలా ఆనంద్ కొనియాడారు. ఆయన కాంస్య విగ్రహాన్ని రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని నేషనల్ హైవే మర్రిగుంట కూడలి వద్ద ఈ నెల 14వ తేదీ సాయంత్రం 3.00 గంటలకు విగ్రహ ఆవిష్కరణ, బహిరంగ సభ జరుగుతుందని, విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, మండల అధ్యక్షులు బాగీతి వెంకటేష్, సీనియర్ నేతలు రాఘవులు నాయుడు, ముప్పాళ్ళ కుమార్ నాయుడు, తిరుపాలు నాయుడు, కంటిపూడి విజయ్, సురేష్, డీ. నారాయణ, కె.కృష్ణయ్య, బి.శివ, పి.మనోహర్, పి.నరేంద్ర, జనార్ధన్ రావు, మల్లిఖార్జున, మురళి రాయల్, శివ రాయల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భకోశ పశు వైద్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలి






**కందుకూరు, (రాజధాని వార్తలు):** కందుకూరు మండలంలోని మహాదేవపురంలో పశు వైద్య ఆరోగ్య శిబిరాన్ని రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి ఆర్థిక సహకారంతో శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కందుకూరు పశు వైద్యశాఖ ఉపసంచాలకులు డాక్టర్ జి.శ్రీధరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పశుగణాబివృద్ధి ముఖ్య కార్య నిర్వహణ అధికారి డాక్టర్ మురళీకృష్ణ హాజరై సంస్థ ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో ఉచితంగా గర్భకోశ వ్యాధులు నివారణకు పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలియజేసారు. లింగ నిర్ధారిత వీర్యాన్ని వినియోగించడం వలన 90 శాతం ఆడ దూడలు పుడతాయని ఒక ఇంజక్షన్ రూ.150 లు చెల్లించి పశుపోషకులు ఉపయోగించుకోవాలని కందుకూరు డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ శ్రీధరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు వి. వి.పాలెం సహాయ సంచాలకులు డాక్టర్ జె.చంద్ర మోహన్, డాక్టర్ ఇ చెన్నకేశవులు చలికాలంలో పశువులలో వచ్చే వ్యాధులు, నివారణ చర్యలను గురించి పశు పోషకులకు తెలియజేశారు. కందుకూరు మండల పశు వైద్యులు డాక్టర్ సుధాకర్, కోవూరు పశు వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ పశువులను పరీక్షించి ఖనిజ లవణాల మిశ్రమము, లివర్ టానిక్ మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం పాడి రైతులు, సన్న జీవాల రైతులు రైతు సేవా కేంద్రం పశు సంవర్ధక శాఖ సహాయకులు చరణ్య, ప్రశాంతి, సుహాస్, శ్రీమన్, శోభన్బాబు, వేణు, రాములు, రఫీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను ధరించాలి : డి.ఎస్.పి గీతా కుమారి



**గూడూరు, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం గూడూరు రూరల్ పరిధిలోని చిల్లకూరు బైపాస్ సర్కిల్ వద్ద డి.ఎస్.పి గీతా కుమారి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనంలో హెల్మెట్లు ధరించి పోలీసులు అవగాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి గీతా కుమారి మాట్లాడుతూ హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని గూడూరు డి.ఎస్.పి. గీతా కుమారి పిలుపునిచ్చారు. పోలీసులు హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ గూడూరు రూరల్ పరిధిలోని చిల్లకూరు బైపాస్ సర్కిల్ వద్ద నుండి పట్టణంలోని పాత బస్ స్టాండ్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ టవర్ క్లాక్ సెంటర్ వద్ద హెల్మెంట్ ధరంచని వాహనదారులకు పలు సూచనలు చేపట్టారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. అలాగే హెల్మెట్ తలకు ధరించేటప్పుడు ముఖ్యంగా హెల్మెట్‌కు ఉండే క్లిప్పుని వేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని, దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి. అలాగే ఈనెల 15వ తేదీ నుండి గూడూరు డివిజన్ పరిధిలో "నో హెల్మెట్ నో పెట్రోల్" పటిష్టంగా అమలు చేస్తామని జరిమానాలు విధించడం కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సి.ఐ. కిషోర్ బాబు అర్బన్ సి.ఐ శేఖర్ బాబు, రూరల్, టౌన్ ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చిన కేంద్ర ప్రభుత్వం



**అమరావతి, (రాజధాని వార్తలు):** భారత ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకం గా మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ స్కీముకు రూ.51 వేల కోట్ల నిధులు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంతేగాకుండా ఏడాదికి 120 పని దినాలు తప్పనిసరి చేసింది. కాగా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించే లక్ష్యంలో భాగంగా గత యూపీఏ ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒకటిగా ఉంది. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఎలాంటి ఆటంకం లేకుండా ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారు. అయితే తాజాగా ఈ పథకం పేరును మార్చాలని మోడీ ప్రభుత్వం ఆలోచన చేసింది. ఈ క్రమంలోనే శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పథకం పేరు మార్పుపై చర్చించారు. అనంతరం పేరు మార్పు నిర్ణయానికి కేబినెట్ తరపున ఆమోదం తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని మరింతగా బలోపేతం చేసేందుకు ఈ పథకం పేరు మారుస్తున్నట్లుగా వర్గాలు తెలిపాయి.

# శ్రీకాళహస్తి ప్రాంతీయ వైద్యశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా శ్రీకాళహస్తి ప్రాంతీయ వైద్యశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ గురించి, ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన హెల్త్ అండ్ వెల్నెస్ గురించి, మెడికల్ సూపరింటెండెంట్ మురళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గుమ్మల రాజేశ్వరరావు, గరికపాటి రమేష్ బాబు, అరుణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call

**9440662699, rajadhanivartalu.com**

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ వి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పంటలు పండించాలి



**ఓజిలి, (రాజధాని వార్తలు):** గూడూరు డివిజన్ ఓజిలి మండలం నందు జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్ష మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక నేను ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తద్వారా ఆహార భద్రత మరియు ఆరోగ్య భద్రత పొందపచ్చని తెలియ చేశారు. గూడూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు గోపి నాయక్ మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యమును కూడా కాపాడుతుంది తెలియజేశారు. ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను ఎరువుల వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వరల కేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది మరియు ఓజిలి మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్, మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలి : ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరు, (రాజధాని వార్తలు):** ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం గూడూరు రెండో పట్టణంలోని టిటిడి భవనంలో, అదేవిధంగా సనత్ నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో మెప్మా ఆధ్వర్యంలో సఖి సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. చైతన్య పాఠశాలలో జరిగిన సఖి-సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌కు మెప్మా సీఎం ఎం చందన, టిఎల్ఎఫ్ అధ్యక్షులు ఆర్పీలు, పొదుపు మహిళలు శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా టిటిడిలో డాక్టర్ హరిబాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో ఎక్కువగా క్యాన్సర్ సమస్యలు వస్తున్నాయని వీటిని ప్రారంభ దశలోనే తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని కావాల్సిన వైద్య సదుపాయాలు పొందాలని సూచించారు. అదేవిధంగా గూడూరు రెండో పట్టణ పరిధిలోని టిటిడి కళ్యాణ మండపంలో సఖి- సురక్ష కార్యక్రమంలో డాక్టర్ హరిబాబు మహిళలకు పరీక్ష నిర్వహించి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి శ్రావణి రెడ్డి, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు రహీం, ఇజ్రాయిల్, మెప్మా సిఓలు విష్ణు కుమార్, శీనయ్య, టిఎల్ఎఫ్ ఆర్పీలు, ఎస్ ఎల్ ఎఫ్ ఆర్పీలు, తిరుపతి పార్లమెంటు జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ ఫైన్‌లు



**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు జైలు శిక్ష తప్పదని పెళ్లకూరు ఎస్సై నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం తాళ్ళయిపాడు అండర్ పాస్ నందు ఎస్సై నాగరాజు నిర్వహించిన వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురు డ్రైవర్లకి డ్రంక్ అండ్ డ్రైవ్ ఫైన్లు వేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు. హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించారు. అనంతరం రోడ్డు భద్రత పాంప్లెట్లను తాళ్యయిపాడు. శిరసానంబేడు చెంబెడు హై స్కూల్ పిల్లల ద్వారా ఆయా గ్రామాల వాహనదారులకు అందజేసి స్కూల్ పిల్లల ద్వారా వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జరుగుతున్న పరిస్థితులను బట్టి రోడ్డు భద్రత భాగంగా ఈనెల 15వ తేదీ నుంచి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ లేనిదే పెట్రోల్ బంకులలో పెట్రోల్ నిషేధించడం జరుగుతుందని తెలిపారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలను నడిపినా, మద్యం సేవించి వాహనాలు నడిపిన ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించిన ప్రమాదాలకు కారకులు అవుతున్నారని వాహనదారులకు క్లుప్తంగా తెలియపరిచారు. ద్విచక్ర వాహనదారులు ట్రిబుల్ రైడింగ్ మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేయడం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని తెలిపారు.

# చేజర్ల యు.టి.ఎఫ్ మండల కమిటీ ఎన్నికలు

**చేజర్ల, (రాజధాని వార్తలు):** చేజర్ల మండల యు.టి.ఎఫ్ కార్యాలయంలో శుక్రవారం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా మాదాల రవిబాబు, ఎన్నికల అధికారిగా యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగినేని రమణయ్య వ్యవహరించారు. అనంతరం యు.టి.ఎఫ్ చేజర్ల మండల శాఖకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నప్పుడే ఉపాధ్యాయుల ఉనికి సార్థకమవుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గుణా త్మక విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజిక స్పృహలో భాగంగా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం, ఉచిత మోడల్ ప్రశ్నాపత్రాలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలను వారు అభినందించారు. ఈ సందర్భంగా నూతన



కమిటీగా గౌరవాధ్యక్షులు: ఏ. సుబ్రమణ్యం అధ్యక్షులు: నేలటూరు బజ్జయ్య, ప్రధాన కార్యదర్శి: ఆర్.వి. కృష్ణారెడ్డి సహాధ్యక్షులు: ఎ. వెంకటేశ్వర్లు, షేక్ షకీలా కోశాధికారి: చల్లా మాధవ సి.పి.ఎస్ కన్వీనర్: షేక్ మస్తాన్ బాషా కుటుంబ సంక్షేమ కార్యదర్శి: పి. నరహరి ఎన్నికయ్యారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan